ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8 ]
Total No. of Printed Pages : 8 ]

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 48 ]
Total No. of Questions : 48 ]

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 85-L**

**Code No. : 85-L**

**C**

**CCE PF**
**CCE PR**
**REVISED**

**Question Paper Serial No. 80**

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

**Tear here**

# ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ

# Subject : SOCIAL SCIENCE

**(ತೆಲುಗು ಭಾಷಾಂತರ / Telugu Version)**

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ & ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Fresh & Private Repeater)**

ದಿನಾಂಕ : 09. 04. 2020 ] [ Date : 09. 04. 2020

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-45 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 48 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చెయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

I. ప్రతి అసంపూర్ణ వాక్యం / ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ జవాబులున్నాయి. అందులో ఒక్కటి మాత్రమే సరైన జవాబు. ఆ సరైన జవాబును ఎన్నుకొని, క్రమాక్షరంతో సంపూర్ణ జవాబును రాయండి : $8 \times 1 = 8$

1. 1453 లో కాన్‌స్టాంటినోపల్ నగరాన్ని వశపరచుకున్నారు

   (A) అరబ్బులు

   (B) ఆటోమన్ టర్కులు

   (C) ఇటలీలు

   (D) పోర్చుగీసులు

2. క్విట్ ఇండియా ఉద్యమం కాంగ్రెస్సేతర నాయకులకు నాయకత్వం ఇచ్చింది. ఈ కింది వారిలో కాంగ్రెస్సేతర నాయకులను గుర్తించండి

   (A) కస్తూర్బా గాంధి

   (B) బి.ఆర్ . అంబేడ్కర్

   (C) జయప్రకాష్ నారాయణ్

   (D) మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

3. పంచశీల సూత్రాలకు చైనా ప్రధాని చౌ.ఎన్. లాయ్ జతలో ఒప్పందానికి సంతకం చేసిన భారత దేశ ప్రధాని

   (A) జవహర్ లాల్ నెహ్రూ

   (B) లాల్ బహద్దూర్ శాస్త్రి

   (C) ఇందిరా గాంధి

   (D) అటల్ బిహారి వాజపేయి

4. బాలికల సబలీకరణకు 'బాలికా సంఘం'ను స్థాపించి నిర్వహించువారు

   (A) పిల్లల హక్కుల రక్షణ సమితి

   (B) పిల్లల గ్రామసభ

   (C) పిల్లల సురక్షతా సమితి

   (D) అంగనవాడి

5. కార్గిల్ సమీపంలోని డ్రాస్‌లో చాలా తక్కువ ఉష్ణోగ్రత నమోదు అవుతుంది ఎందుకంటే ఇది

   (A) సూర్యుని నిటారు కిరణాలు పడుతాయి

   (B) సముద్రానికి దగ్గరలోవుంది

   (C) చాలా ఎత్తు ప్రదేశంలో వుంది

   (D) నెరుతి ఋతు పవనాల ప్రభావానికి లోనెయింది

6. మన రాజ్యాంగంలోని 21 వ విధి తెలియ జేయునది ఏమిటి అంటే

   (A) షెడ్యూల్డుకులాలు / తెగలు విద్యా ఆసక్తులకు మద్ధతు నిచ్చుట ప్రభుత్వాల బాధ్యత

   (B) అల్పసంఖ్యాకులు విద్యాసంస్థలను స్థాపించడానికి విశేష అవకాశాలనిస్తుంది

   (C) సామాజిక న్యాయం మరియు ప్రజల సంక్షేమం గురించి అవకాశాలను ఒదిగించడం రాష్ట్ర ప్రభుత్వాల కర్తవ్యం

   (D) విద్య పిల్లల ప్రాథమిక హక్కు అని చాటి చెప్పింది

7. ఈ కింది వాటిలో ప్రభుత్వ పన్నులేతర ఆదాయం అయివుంటుంది

   (A) సరుకులు మరియు సేవా పన్నులు ( GST )

   (B) వివిధ రకాల జరిమానాలు

   (C) దిగుమతి - ఎగుమతి సుంకాలు

   (D) స్టాంపు పన్నులు

8. ''తెలుపు విప్లవ పితామహుడు'' అని పేరుగాంచిన పారిశ్రామిక వేత్త

(A) డా. ప్రతాప్ రెడ్డి

(B) నరేష్ గోయల్

(C) వర్గీస్ కురియన్

(D) కిరణ్ ముజుమ్‌దార్ షా

II. **కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంతో జవాబు రాయండి :** 8 × 1 = 8

9. బెంగాల్‌లో ద్వి-ప్రభుత్వ పద్ధతిని అమల్లోకి తెచ్చినవారు ఎవరు ?

10. రాజా రామ్‌మోహన్ రాయ్ సతీసహగమన పద్ధతి వ్యతిరేక పోరాటానికి గవర్నర్ జనరల్ విలియం బెంటింక్ ఎట్లు మద్దతునిచ్చాడు ?

11. మానవ హక్కుల దినంను ఎప్పుడు ఆచరిస్తారు ?

12. ఆడభ్రూణ హత్య అనగానేమి ?

13. ఉష్ణమండల ఆకురాల్చు అడవులను ''మాన్సూన్ అడవులు'' అని పిలుస్తారు. ఎందుకు ?

14. జనసాంద్రత అనగానేమి ?

15. వస్తు వినిమయ పద్ధతి అనగానేమి ?

16. ప్రపంచ వినియోగదారుల ఉద్యమ చరిత్రలో మార్చి 15, 1962 ఎందుకు ఒక మహత్తర రోజెయింది ?

III. **కింది ప్రశ్నలకు నాలుగు వాక్యాలలో జవాబు రాయండి :** 18 × 2 = 36

17. భారతీయ రాజ్యాలను నియంత్రించుటలో బ్రిటిష్‌లకు సైన్య సహకార పద్ధతి ఎట్లు సహాయమెయింది.

18. 1961 లో గోవా పోర్చుగీసువారి నుండి ఎలా విముక్తి చేయబడింది.

19. భారతదేశ విదేశాంగ నీతి ఉద్దేశాలేవి ?

*లేదా*

విశ్వసంస్థ భద్రతా సమితి కార్యాలను వివరించండి.

20. "సామాజిక స్తర వ్యవస్థ వివిధ రూపాలలో వుంది." ఎట్లు ?

*లేదా*

1970 వ దశకంలో డి. దేవరాజ అరసు కర్నాటకలో సామాజిక పరివర్తనను ఏరీతిలో తెచ్చారు ?

21. పశ్చిమ కనుములు మరియు తూర్పు కనుమలను భేదపరచండి.

22. మట్టి కోతకు కారణాలేవి ?

23. స్వయం సహాయక సంఘాలు మహిళల హోదా మరియు స్వయంశక్తిని పెంచినవి. ఎట్లు ?

24. "ప్రపంచీకరణం వలన వినియోగదారులకు అనుకూలమెయింది" విశ్లేషించండి.

25. బక్సార్ యుద్ధ పరిణామాలను తెల్పండి.

26. దత్తు పిల్లలకు హక్కు లేదు అను నీతిని అనుసరించి వశపర్చుకొన్న రాజ్యాలను పేర్కొనండి.

27. జునాగడ్‌ను భారతదేశ కూటమిలోకి ఎట్లు విలీనం చేసుకోవడమైంది ?

28. "మానవ హక్కుల సంరక్షణకు భారతదేశము ధనాత్మకంగా స్పందిస్తుంది" సమర్థించండి.

29. విశ్వసంస్థ ఉద్దేశాలేవి ?

30. పిల్లల సరఫరా దుష్పరిణామాలేవి ?

31. భారతదేశం సరిహద్దుదేశాలతో ఎట్లు ఆవరించివున్నది ?

32. విద్యుచ్ఛక్తి కొరతకు సూచించు పరిష్కారాలేవి ?

33. సర్వజన ఖర్చుల ప్రముఖ ఉద్దేశాలేవి ?

34. వినియోగదారుల సంరక్షణాచట్టం ఉద్దేశాలేవి ?

IV. ఈ కింది ప్రశ్నలకు ఆరు వాక్యాలలో జవాబు రాయండి : 9 × 3 = 27

35. ఆంగ్ల విద్య ప్రభావం నుండి ఏర్పడిన అభిరుచి మరియు ఆలోచనలు భారతదేశంలో క్రొత్త తరాల సృష్టికి ఎట్లు కారణమైనవి ?

36. హలగలి బేడల తిరుగుబాటును వివరించండి.

*లేదా*

ఆర్యసమాజం ఉద్దేశాలను వివరించండి.

37. "రెండవ ప్రపంచ యుద్ధం అత్యంత అనాగరికమైనది." ఎట్లు ?

38. భారతదేశ ఆంతరిక సమస్య అయిన మతవాదంను నివారించడానికి మీసలహాలేవి ?

39. సంఘటిత రంగ మరియు అసంఘటిత రంగ కార్మికులను భేదపరచండి.

40. రవాణా మరియు సంపర్కం ప్రాముఖ్యత ఏమి ?

*లేదా*

పరిశ్రమల స్థానికీకరణాన్ని నిర్ణయించు అంశాలను తెల్పండి.

41. భూకంపాల ముందు జాగ్రత్తా విధానాలను పట్టిచేయండి.

42. భారత దేశంలో అమల్లోవున్న పంచాయతి రాజ్ వ్యవస్థ ప్రముఖ లక్షణాలేవి ?

*లేదా*

భారతీయ రిజర్వ్ బ్యాంక్ కార్యలేవి ?

43. తపాలా కార్యాలయాలు ఒదిగిస్తున్న ఆర్థిక సేవలను తెల్పండి.

*లేదా*

పారిశ్రామిక వేత్తల ముఖ్యకార్యాలను పట్టి చేయండి.

V. ఈ కింది ప్రశ్నలకు ఎనిమిది నుండి పది వాక్యాలలో జవాబు రాయండి : 4 × 4 = 16

44. 1857 వ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం విఫలం కావడానికి కారణాలను వివరించండి.

45. డా. బి.ఆర్. అంబేడ్కర్‌గారి సామాజిక సమానత్వంను గురించి ఉదహరణలిచ్చి స్పష్టీకరించండి.

లేదా

"అతివాదులు భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి మరింత తీవ్రతను తెచ్చిపెట్టారు." ఎట్లు ?

46. సింధూ నాగరికత నుండి ప్రారంభించి ఇప్పటి వరకు భారతదేశ మరియు చైనా దేశాల సంబంధాన్ని వివరించండి.

47. మన దేశ ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయం ప్రాముఖ్యత ఏమి ?

VI. 48. **భారతదేశ పటమును గీచి, దానిలో కింద వాటిని గుర్తించండి :** 1 + 4 = 5

a) $23\frac{1}{2}^{o}$ ఉత్తర అక్షాంశం

b) గోవింద సాగరం

c) ముంబై

d) తుతుకుడి

*అంధ విద్యార్థులకు మాత్రం ఈ పర్యాయ ప్రశ్న : (ప్రశ్న సంఖ్య **48** కు బదులుగా)*

వివిధోద్దేశ నదీలోయల పథకాల ప్రముఖ ఉద్దేశాలను తెల్పండి. 5